# <u>ఇండియన్  కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ నియమావళి పునఃపరిశీలన</u>

జులై 20, 2017

పునఃపరిశీలింప బడ్డ ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ (ICWF) నియమావళిని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది అధ్యక్షత వహించిన కేంద్ర కాబినెట్ ఆమోదించింది.

2009 లో ఏర్పాటు చేయబడిన ICWF అర్హత కలిగి వున్నారని ధ్రువపరచబడిన అత్యవసర స్థితిలో మరియు అమితమైన బాధ సమయములో వున్న ప్రవాసీ భారతీయులకు సహాయం అందించే లక్ష్యంతో వాడబడుతుంది.  పునఃపరిశీలింపబడ్డ నియమావళి మరింత విస్తరింపబడి ఈ ఫండ్ ద్వారా సంక్షేమ చర్యల పరిధి మరింత విస్తృతం అయ్యేందుకు దోహదపడనున్నది. కొత్త నియమావళి మూడు కీలక అంశాలను కవర్ చేస్తుంది అవేమీ అనగా – అమితమైన బాధల్లో వున్న ప్రవాసీ భారత నాగరికులకు సహాయం అందించటం, సమూహ సంక్షేమ కార్యక్రమాలకు సహాయం మరియు కొంసులర్ సేవల మెరుగు.   సహాయం కొరకు ప్రవాసీ భారత నాగరికులు చేసే అభ్యర్ధనలను విదేశాలలో వున్న భారత రాయబార కార్యాలయాలు మరియు పోస్టులు త్వరగా చేపట్టటానికి ఇవి మరింత వెసులుబాటు కల్పిస్తాయని ఆశిస్తున్నారు.

బాధల్లో వున్న భారత నాగరికులకు సహాయం అందించటమే కాకుండా, లిబియా, ఇరాక్, యెమెన్, సౌత్ సూడాన్ లోని సంఘర్షణ ప్రాంతాల నుండి భారత నాగరికుల అత్యవసర తరలింపు లో మరియు 2013 లో కింగ్డం ఆఫ్ సౌదీ అరబియా లో జరిగిన నీటకట్ డ్రైవ్ లో పత్రాలు లేని భారత కార్మికులకు 2017 లో కొనసాగుతున్న అంనెస్టీ డ్రైవ్ వంటి సవాలు తో కూడిన పరిస్థితులలో ICWF కీలక మద్దతు అందించింది.

ఈ తరలింపుల వేగం మరియు స్థాయి మరియు ఫండ్ ద్వారా అందచేయబడ్డ సహాయం విశ్వవ్యాప్తంగా శ్లాఘించబడింది. విదేశాలలో వున్న భారత కార్మికులకు క్లిష్ట పరిస్థితులలో భారత్ నుండి దొరికే సహాయం పై ఇది ఒక నమ్మకం ఏర్పరించింది.

విదేశాలలో వున్న భారత రాయబార కార్యాలయాలు మరియు పోస్టుల కు ICWF ఇవ్వబడుతుంది మరియు విదేశాలలో వున్న భారత రాయబార కార్యాలయాలు మరియు పోస్టులు అందిస్తున్న అనేక కంసులర్ సేవల పై అదనపు సేవా చార్జ్ వేయడం ద్వారా ప్రధానంగా దీనికి నిధులు సమకూర్చబడతాయి.